## క్లుప్తంగా

### ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం



లూయిస్ డాగురె మండేలా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక నటరాజ్ ఫొటో ఎంపోరియంలో లూయిస్ డాగురె మండేలా 185వ జన్మదినం సందర్భంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మెట్ట నాగరాజు మాట్లాడుతూ.. ఫొటో గ్రఫీకి ఎనలేని సేవ చేసిన వ్యక్తిగా డాగ్రేరే నిలిచిపోతారని కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు ఫక్కి వేణు, శ్రీకాకుళం పట్టణ, ఎచ్చెర్ల మండలం ఫొటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

### నిత్యావసరాల పంపిణీ



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఐసీడబ్ల్యూడీఎస్ సభ్యులు

రణస్థలం: మత్స్య మిత్ర సంఘాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని సమగ్ర శిశు, మహిళ అభివృద్ధి సేవా సంస్థ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని అల్లివలస పంచాయతీలో ఐసీడబ్ల్యూడీఎస్ ఆధ్వర్యంలో చిన్న తరహా రుణాల కల్పనలో భాగంగా పలువురు మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఆర్థిక అభివృద్ధికి సహకరించేలా, జీవనోపాధికి ఉపయోగపడేలా వివిధ రకాల వస్తు ఉత్పత్తి శిక్షణ, చిన్న తరహా పరిశ్రమ స్థాపనకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మైలపల్లి కామరాజు, అల్లివలస, జీరుపాలెం గ్రామ పెద్దలు యర్రయ్య, రాముడు, నర్సింహమూర్తి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు, డివిజినల్ మేనేజర్ కృష్ణ, రణస్థలం మండల కో ఆర్డినేటర్ పొట్టివాడు తదితరులు పాల్గొన్నారు.

### సంతోషిమాతకు యాలకులతో అర్చన



పూజలందుకుంటున్న సంతోషిమాత

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని సంతోషిమాత దేవాలయంలో అమ్మవారికి శ్రావణ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష కుంకుమ, 1001 యాలకులతో పూజలు చేశారు. వివిధ రకాల పుష్పాలు, పరిమళ సుగంధ ద్రవ్యాలు, వట్టివేలు దండలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### మెహర్‌బాబా భక్తులు రక్తదానం



రక్తదానం చేస్తున్న బాబా భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని కత్తెరవీధిలో ఉన్న మెహర్ బాబా కేంద్రంలో ఆదివారం రక్తదాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా 40 మంది బాబా ప్రేమికులు రక్తదానం చేశారు. మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి శిబిరాన్ని ప్రారంభించగా.. కేంద్రం అధ్యక్షులు పి.వి.రంగప్రసాద్, కార్యదర్శి వరప్రసాద్, గౌరవ అధ్యక్షులు గుడ్ల సత్యన్నారాయణ, ట్రెజరర్ సుధాకర్, ఉపాధ్యక్షులు రాజు, జాయింట్ సెక్రటరీ సురేష్ పాల్గొన్నారు.

### క్రమశిక్షణతో మెలగాలి



విద్యార్థులకు పుస్తకాలు, బహుమతులు అందజేస్తున్న ఎంపీడీఓ రమణమూర్తి

రణస్థలం: విద్యార్థులంతా క్రమ శిక్షణతో చదివి ఉన్నత విజయాలను అధిరోహించాలని ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి తెలిపారు. మండలంలోని కోష్ట గ్రామ సచివాలయ మహిళా పోలీస్ బమ్మిడి అమ్మోజీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించారు. విజేతలకు సోమవారం మండల అధికారులు ఎంపీడీఓ కార్యాలయంలో బహుమతులు అందజేశారు. జవాన్లు, సేవారంగం, రచనా రంగంలో అతి తక్కువ మందికి అందించే విశ్వ భారత్ వీర పురస్కార్ అవార్డును విశాఖపట్నంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అమ్మోజీ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను మండల అధికారులు ఘనంగా సత్కరించారు. మండల పరిషత్ ఏఓ ధనుంజయ రావు, ఏఎస్ఐ లక్ష్మణరావు పాల్గొన్నారు.

# రికార్డులకేదీ భద్రత?

- శిథిలావస్థలో నగరపాలక సంస్థ భవనం!
- భయాందోళనలో ఉద్యోగులు



అకౌంట్స్ విభాగంలో సీలింగ్ ఊడిపోయిన దృశ్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రజావసరాలు తీర్చడం, కోట్లాది రూపాయల ఆదాయం తీసుకురావడంలో శ్రీకాకుళం నగర పాలక సంస్థ సిబ్బంది ముందు వరుసలో ఉంటారు. నగర ప్రజల విలువైన సమాచారం సంబంధిత కార్యాలయంలో భద్రపరుస్తారు. అంతేకాకుండా ఉద్యోగులు ఎస్‌ఆర్‌లు మొదలుకుని అనేక అభివృద్ధి పనులు చేసే రికార్డులు కార్యాలయంలోని రికార్డు గదిలో భద్రంగా ఉండాలి. ప్రజాప్రతినిధులకు, ప్రజలకు, ఉన్నతాధికారులకు ఎప్పుడైనా ఏ రికార్డు సమాచారం కావాలన్నా క్షణాల్లో తీసివ్వగలగాలి. మున్సిపల్ కార్యాలయంలో అవేమి కానరావడం లేదు. ఎందుకంటే ఎక్కడ ఏ రికార్డు ఉందో తెలియని పరిస్థితి. ఉన్నవి తియ్యాలంటే కూడా ముడితే ముత్యాలు రాలిపోయేలా చిరిగిపోయి ఉన్నాయి. ఎందుకంటే కార్పొరేషన్ భవనం పూర్తిగా శిథిలావస్థలోకి వెళ్లింది. దీంతో చిన్న చినుకు పడితే కారిపోయే పరిస్థితి. రికార్డులన్నీ తడిచిపోయి చాలా దారుణంగా తయారయ్యాయి. ఉద్యోగులు సైతం బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పుడు ఎవరిమీద ఏ సీలింగ్ అట్టలు పడిపోతాయే తెలియక ఆందోళనలో ఉన్నారు. రికార్డు గదితో పాటు అకౌంట్, రెవెన్యూ, ప్రజారోగ్య విభాగంతో పాటు కార్యాలయం బటయ వరండాల్లో సీలింగ్‌లు ఊడిపోయాయి. గదుల్లో గోడల నుంచి నీరుకారిపోయి రికార్డులకు రక్షణలేకుండా పోయింది. నగరంలో రోడ్లు, కాలువలు, మౌలిక సదుపాయాల పనులు చేసి లబ్ధి పొందుతున్న ఇంజినీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లు ఎంతో విలువైన రికార్డులను భద్రపరిచే నగర పాలక సంస్థకు చెందిన కార్యాలయంపై కనీసం దృష్టిసారించకపోవడం ఆశ్చర్యంగా ఉందని స్థానికులు అంటున్నారు. రెవెన్యూ, ప్రజారోగ్యశాఖల అధికారులు విలువైన దస్త్రాలు పాడైపోతున్నా కనీసం పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ చొరవ చూపి ప్రజల రికార్డులకు రక్షణ కలిప్తే బాగుంటుందంటున్నారు.



రికార్డు గదిలో సీలింగ్ పెచ్చులూడిపోయి..



ప్రజారోగ్యశాఖ కార్యాలయంలో తడిగా ఉన్న గోడలు



వరండాల్లోనే విలువైన రికార్డులు

# ఘనంగా రాఖీ పౌర్ణమి



శ్రీకాకుళం కల్చరల్: గుడివీధిలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

సోదరీ, సోదరుల అనురాగానికి ప్రతీకగా చెప్పుకునే రాఖీ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. రాఖీలు కట్టేందుకు వచ్చిన అక్కచెల్లెమ్మలతో పట్టణాలు, పల్లెలు కళకళలాడాయి. కొంతమంది తమ తోబుట్టువులు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో కూడా రక్షాబంధన్ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఆలయాల్లో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు.




ఎచ్చెర్ల: లావేరు మండలం బుడుమూరు ఉన్నత పాఠశాల ఆవరణలో చెట్టుకు రాఖీ కడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



శ్రీకాకుళం కల్చరల్: అనురాగ నిలయంలో రాఖీలు కట్టుకుంటున్న చిన్నారులు

# సాగు, తాగునీరు అందివ్వాలి

జి.సిగడాం: ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సాగునీరు సకాలంలో అందించాలని, ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలని పలువురు సభ్యులు కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మీసాల సత్యవతి అధ్యక్షత మండల సమావేశం నిర్వహించారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎన్ని సభలు, సమావేశాలు నిర్వహించినా.. చిన్న, చిన్న సాగునీటి సమస్యలు కూడా పరిష్కారం కావడంలేదని సభ దృష్టికి సభ్యులు తీసుకువచ్చారు. తోటపల్లి, మడ్డువలస కాలువల ద్వారా సాగునీరు అందక రైతులంతా ఇబ్బంది పడుతున్నారన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా అన్ని పంచాయతీలకు తాగునీరు అందించాలన్నారు. జి.సిగడాం రైల్వే స్టేషన్‌లో విశాఖ, ఇంటర్ సిటీ రైళ్లను నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, వైస్ ఎంపీపీలు మీసాల సాద్వీమణి, తోలేటి వెంకటరావు, రణస్థలం ఏడీఏ వడ్డాది శ్రీనివాసరావు, ఎంపీడీఓ వెంకన్నబాబు, ఏఈఈలు జి.తిరుపతిరావు, ఎం.రమేష్, బి.భాగ్యలక్ష్మి, శ్రీవల్లి, ఎంఈఓలు రవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకులదే పెత్తనం..



సభ్యులకు అడ్డంగా నిలిచి ఉన్న కూటమి కార్యకర్తలు

ఎంపీ, ఎమ్మెల్యే, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు తప్ప మిగతా ఎవ్వరూ సమావేశ మందిరంలోకి వెళ్లికూడదు. ఎటువంటి హోదా లేకపోయినా కూటమి కార్యకర్తలు మందిరంలోకి వచ్చి.. కూర్చీల్లో కూర్చున్నారు. ఎటువంటి పదవిలేనివారు, సర్పంచ్‌లు, ఎంపీటీసీల ప్రతినిధులు కూడా రావడంతో కొంతసమయం గందరగోళం నెలకొంది. దీనిపై ఎంపీ కలిశెట్టి మాట్లాడుతూ సభ, సంప్రదాయాలను ప్రతిఒక్కరూ పాటించాలని, ఏదైనా సమస్య ఉంటే గౌరవ సభ్యుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఇక నుంచి ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## అన్నప్రసాదం వితరణ



అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని అరసవల్లిలో జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగా స్టార్ చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమంలో తైక్వాండో శ్రీను, న్యూట్రిషన్ కోచ్ నాగరాజు, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు మేనేజర్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## నవనాగ విగ్రహాల ప్రతిష్ట



నవనాగ విగ్రహాలను ప్రతిష్ఠించిన దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బొందిలీపురంలో ఉన్న సంజీవరాయ స్వామి ఆలయ ప్రాంగణంలో నవ నాగ దేవతా విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం సోమవారం జరిగింది. అర్చకులు ఇ.వి.ప్రసాంత్ శర్మ, గుమ్మా గణేష్ ఆధ్వర్యంలో విశేష హోమాలు, పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. పలువురు దాతలు రూ.30 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కాశిని వేంకటేశ్వరరావు, రమణమ్మ దంపతులు, శ్రీకాంత్ సునీత, రెడ్డి హయగ్రీవ హన్షిత్, హన్విత్రమరి, షన్ముఖసాయి, సుజాత, శ్రీనివాసరావు, పుష్పాదేవి, ఉమామహేశ్వరరావు, అమృతవల్లి, భక్తులు పాల్గొన్నారు.

## వృద్ధులకు బెడ్‌షీట్ల వితరణ



మాట్లాడుతున్న శ్యామ్యూల్

శ్రీకాకుళం: వృద్ధులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని పాస్టర్స్ మినిస్ట్రీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఆర్.శ్యామ్యూల్ అన్నారు. నగరంలో మాధవ మోటర్స్ ఎదురుగా ఉన్న మిషనరీ ఆఫ్ చారిటీ మదర్ థెరిసా సిస్టర్స్ హోమ్‌లో ఎచ్చెర్ల నియోజకవర్గ పాస్టర్స్ మినిస్ట్రీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగు వృద్ధులకు బెడ్ షీట్లను సోమవారం పంపిణీ చేశారు. సొసైటీ ద్వారా స్వచ్ఛంద సేవా కార్యాక్రమాలు చేపడుతున్నామన్నారు. సొసైటీ సభ్యులు ఎ.ఇమ్మానుయేలు, టి.పేతురు, బి.ప్రకాష్‌రావు, టి.సూరిబాబు, ఎస్.సింహాచలం, ఎం.సత్యం పాల్గొన్నారు.

## సాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి



కలెక్టర్‌కు సాగునీటి సమస్యను వివరిస్తున్న ఎంపీపీ చిరంజీవి, రైతులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలో 13 గ్రామాలకు సాగునీరు అందిస్తున్న నారాయణపురం కుడి కాలువ కింద సాగునీటి సమస్య పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుండ్కర్‌కు శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ సెల్)లో ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, రైతులు వినతిపత్రం అందజేశారు. తోటపాలెం, కొత్తపేట, కొంగరాం, ముద్దాడ, ధర్మవరం, పొన్నాడ, బొంతలకోడూరు, భగీరథపురం తదితర గ్రామాలు రైతులు సాగునీరు అందక ఇబ్బంది పడుతున్నారని వివరించారు. సాగునీటి పరష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక పర్యవేక్షణ అధికారి నియామకం, లష్కర్ల ఏర్పాటు, నీటికి అడ్డు లేకుండా ప్రవాహనికి చర్యలు తీసుకోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ముద్దాడ శంకర్, మూగి శ్రీరాములు, నేతింటి సత్యనారాయణ, అల్లు సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా దైవ సేవకుల ఆశీర్వాద పండుగ



కేక్ కట్ చేసి పండుగను జరుపుకుంటున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని జిల్లా పరిషత్ వెనుక ఉన్న అప్పర్ రూమ్ చర్చిలో సోమవారం దైవసేవకుల ఆశీర్వాద పండుగను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి దైవ సేవ చేస్తున్న దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో ఎస్.సురేష్ ఐజాక్, ఎం.ఐజాక్, జాషువా, సుజ్ఞానరావు, డేవిడ్ రాజు పాల్గొన్నారు.

## విద్యా సామర్థ్యాలను పెంచాలి



మాట్లాడుతున్న ఎంఈఓలు ఈశ్వరరావు, మురళీకృష్ణ

ఎచ్చెర్ల: అదపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు సముదాయాల సమావేశాలను లావేరు మండల విద్యాశాఖ అధికారులు ఈశ్వరరావు, మురళీకృష్ణ సోమవారం నిర్వహించారు. ఎంఈఓ ఈశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలల సముదాలయాలను అజెండా మేరకు నిర్వహించాలన్నారు. విద్యా సామర్థ్యాలను పెంచేందుకు కృషిచేయాలన్నారు. విద్యార్థులకు ప్రాథమిక భావనను నేర్పించడానకి ఒకరి అనుభవాలను ఒకరు పంచుకోవడం వల్ల వెనుకబడిన విద్యార్థులకు రెమిడీలు, టీచింగ్ ఇవ్వడం ద్వారా వారి సామర్థ్యాలను అభివృద్ధి చేసి తరగతి మొత్తానికి ఒకే స్థితిలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయాల చైర్మన్, హెచ్‌ఎం శ్రీనివాసరావు, సెక్రటరీ జగదీశ్వరరావు, గొంటి గిరిధర్, వెంకటరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వసతిగృహం తనిఖీ



వసతి గృహాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్ శ్రీకాంత్

జి.సిగడాం: మండలంలోని సంతవురిటి బీసీ వసతి గృహాన్ని తహసీల్దార్ ఎం.శ్రీకాంత్ సోమవారం రాత్రి తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ, మౌలిక సదుపాయలను పరిశీలించారు. విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. వార్డెన్ గుంటుకు ప్రభాకరరావు, ఆర్ఐ రామచంద్రరావు, సిబ్బంది ఉన్నారు.

## గాయత్రీదేవికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో గాయత్రీ దేవి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని చిందత్తనాథ క్షేత్రంలో వేంచేసిన పంచముఖ గాయత్రీ మాతను సోమవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించారు. సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. కార్యక్రమంలో ధర్మకర్త గవర గోవింద రావు, జయలక్ష్మి మాతృమండలి సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదలకు నిత్యావసరాలు పంపిణీ



నిత్యావసర సరకులు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: ఆడపిల్ల పట్ల సోదరి భావంతో మెలగాలని లయన్స్ క్లబ్స్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ అన్నారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని నగరంలోని ఆర్ట్స్ కళాశాల రోడ్‌లో గల సన్‌రైజ్ ఆస్పత్రి వద్ద సోమవారం పేదలకు డాక్టర్ సురేష్ చేతుల మీదుగా నిత్యావసర సరుకులను అందజేశారు. క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, జెడ్‌సీ పొన్నాడ రవికుమార్, డాక్టర్ బడాన దేవభూషణరావు, ట్రెజరర్ భారతి, సభ్యులు టి.రాంగోపాల్ పాల్గొన్నారు.

## తాగునీరు వృథా



దోమాంలో వృథాగా పోతున్న తాగునీరు

ఎచ్చెర్ల క్యాంపస్: దోమాం గ్రామంలో సృజలధార పథకంలో భాగంగా కుళాయిల ద్వారా తాగునీరు అందజేస్తున్నారు. కుళాయిలకు మూతులు ఏర్పాటు చేయలేదు. తాగునీరు వృథాగా పోతుంది. కుళాయిలకు మూతులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## 'వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి'



వైఎస్సార్ సర్కిల్ వద్ద నిరసన తెలియజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం న్యూకాలనీ: కోల్‌కత్తాలో మహిళా డాక్టర్‌పై దారుణానికి ఒడిగట్టిన మానవ మృగాలపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరావు డిమాండ్ చేశారు. బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బైపల్లి రాజేశ్వరి ఆధ్వర్యంలో వైఎస్సార్ సర్కిల్ నుంచి వివేకానంద విగ్రహం వరకు సోమవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి వ్యతిరేకంగా బీజేపీ నాయకులు నినాదాలు చేశారు. బాధిత డాక్టర్ కుటుంబానికి న్యాయం చేయాలని నినదించారు. సిందూర హాస్పటల్ ఎండీ డాక్టర్ సిందూరా, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శవ్వాన ఉమామహేశ్వరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పేడాడ సూర్యకుమారి, వరలక్ష్మి, దుర్గారావు గాంధీ, వంపీ, కె.అప్పలరాజు, సరళ, పూజారి చెల్లయ్య, తిరుపతిరావు, శ్రీకాంత్, రాజు, డాక్టర్లు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అసిరితల్లికి సారె సమర్పణ



అసిరితల్లికి సారెను సమర్పిస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: తమ్మినాయుడుపేటలో వేంచేసిన అశిరితల్లి సమేత లలితా త్రిపుర సుందరీ దేవి ఆలయంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా సోమవారం సారె సమర్పణ చేశారు. అనంతరం అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## లక్ష గాజులతో శ్రీచక్ర మేరువుకు పూజలు



పూజలు చేస్తున్న మహిళలు

శ్రీకాకుళం కల్చరల్:

బలగ నాగావళి తీరంలో ఉన్న బాలత్రిపుర కాలభైరవపీఠం దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా లక్ష గాజులతో శ్రీచక్రరూపేన (మేరువు రూపంలో) సిరిజ్యోతి పూజలు సోమవారం జరిగాయి. పీఠం నిర్వాహకులు గణేష్ గురుజీ ఆధ్వర్యంలో మహిళలు శ్రీచక్రానికి దీపాలను వెలిగించి పుజలు నిర్వహించారు.